పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గాండ్ల/ తేలికుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గాండ్ల/తేలికుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లపందిరి' "గాండ్ల/ తేలికుల" అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (6 జూన్ 2026, శనివారం) రేపు (7 జూన్ 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌లను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006, 9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు.

పోర్టులు, హార్బర్ల నిర్మాణంలో పురోగతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర మారిటైం బోర్డు ద్వారా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్ల కాలంలో పోర్టులు, హార్బర్ల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు రాష్ట్ర మారిటైంబోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ తెలిపారు. స్థానిక నెల్లూరు బస్టాండ్‌లోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తూ ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు తెలిపారు. వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడి కూటమి ప్రభుత్వానికి ప్రజల పట్టం కట్టిన ఈ రెండేళ్లలో ఇచ్చిన హామీలతోపాటు, అభివృద్ధి, సంక్షేమంతో పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. గతంలో గుజరాత్‌లో మాత్రమే ఉండే మారిటైంబోర్డును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014లో ఏపీలో కూడా ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. గత వైకాపా ప్రభుత్వంలో బోర్డు ద్వారా ప్రజలకు చేసేందేమీ లేదన్నారు.

మాట్లాడుతున్న దామచర్ల సత్యనారాయణ

మొక్కలు నాటుతున్న కలెక్టర్ రాజాబాబు, తెడేపా దర్శి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి

జీవ వైవిధ్యాన్ని సంరక్షించడం అందరి బాధ్యత

ముండ్లమూరు, న్యూస్‌టుడే: జీవ వైవిధ్యాన్ని సంరక్షించడం అందరి బాధ్యతని కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముండ్లమూరు ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ఆవరణలో తెడేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు కడియాల లలితాసాగర్‌తో కలసి మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించేలా, ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 13 పాఠశాలల ఆవరణల్లో మొక్కలు నాటుతున్నామన్నారు. ముండ్లమూరు ఆదర్శ పాఠశాలలో 1625 మొక్కలు నాటుతున్నట్లు వివరించారు. విద్యార్థులు మొక్కలను దత్తత తీసుకొని వాటిని సంరక్షించేలా చూడాలన్నారు. దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పరిసరాలను మనమే సంరక్షించుకోవాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం మంచి వాతావరణం అందించాలంటే తప్పని సరిగా మొక్కలు పెంచాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుక, డ్వామా పీడీ జోసప్ కుమార్, అర్బంకి డివిజన్ ఏపీడీ రవి, తహసీల్దార్ రజనీకుమారి, నాయకులు సోపేపల్లి శ్రీనివాసరావు, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షుడు మేదరమెట్ల వెంకట్రావు, కోటి, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

8న హాకీ జిల్లా జట్టు ఎంపిక

మైనంపాడు(సంతనూతలపాడు): జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పురుషుల జిల్లా హాకీ జట్టును ఎంపిక చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వి.రమణారెడ్డి, ఎ.సుందరరామిరెడ్డిలు తెలిపారు. ఈ నెల 8న మైనంపాడులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎంపికలు జరుగుతాయన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు పదో తరగతి మార్కులు జాబితా, ఆధార్‌కార్డ్, జనన ప్రమేకరణ పత్రంతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. 01.01.1992 తర్వాత పుట్టిన వారై ఉండాలని, పూర్తి వివరాలకు 99515 18357 ఫోన్ నంబరును సంప్రదించాలని కోరారు.

అసుపత్రి వద్ద మిన్నంటిన రోదనలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు మండలం చెరువుకొమ్ము పాలెం గ్రామ సమీపంలోని నీటి కుంటలో మునిగి గురువారం నలుగురు విద్యార్థులు మృతిచెందిన విషయం తెలిసినదే. కరేటి అభిరామ్, సుశాంత్, పొదిలి చిన్నస్వామి, ఇళ్లా దినేష్‌లు మృతదేహాలను పోలీసులు శుక్రవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారి మృతదేహాలకు ఒంగోలు జీజీహెచ్‌లో పోస్టు మార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వద్ద బాలుర కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

కాళ్లకు వల చుట్టుకుని మత్స్యకారుడి మృతి

సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరం సమీపంలోని కాలువలో చేపలు పడుతూ ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని పలైపాలేనికి చెందిన పిన్ని వెంకటేశ్వర్లు(60).. చేపల పట్టి.. పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. రోజూ మాదిరిగానే వేకువజామున పాలేరు ఏటి కాలువలో చేపలు పడుతుండగా.. రెండు కాళ్లకు వల చుట్టుకోవడంతో నీట మునిగి మృతిచెందాడు. చేపకు చెళ్లిన భర్త ఎంతకీ ఇంటికి రాకపోవడంతో భార్య రమణమ్మ కుటుంబ సభ్యులతో కలిసి తీరం వెంబడి గాలించారు. పాలేరు ఇసుక దిబ్బ వద్ద నీటిలో తేలాడుతూ మృతదేహం కనిపించడంతో ఒడ్డుకు చేర్చారు. సమాచారం అందుకున్న ఎస్సై సుధీర్‌కుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశ్రమ నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. దీనిపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనా స్థలంలో పోలీసులు, గ్రామస్థులు

కాలువలో పడి యువకుడు..

బల్లికురవ, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు కాలు జారీ సాగర్ కాలువలో పడి యువకుడు మృతి చెందిన ఘటన సురేపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. సురేపల్లి గ్రామానికి చెందిన **రావులపల్లి వంశీ** (23) శుక్రవారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన సమయంలో కాలువలోకి దిగే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడి మరణించినట్లు స్థానికులు తెలిపారు. అతడు ఐటీడీఏ సోషల్ మీడియా కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ వంశీ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు.

చిన్నారులూ... అంగన్‌వాడీకి వెళ్దామా..

న్యూస్‌టుడే, కంభం, రాచర్ల:

❖ ప్రవేశాల సంఖ్య పెంచేందుకు సర్కారు చర్యలు

మూడేళ్ల నిండిన ప్రతి చిన్నారి అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేలా తల్లులకు వివరిస్తారు.

❖ పిల్లలు కేంద్రాలకు వచ్చేలా కృషి

అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని జిల్లా అంతటా నిర్వహిస్తున్నాం. ఇంటింటి సర్వే చేస్తున్నాం. ప్రైవేటు పాఠశాలలకు పంపించే తల్లిదండ్రులను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించడం వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరిస్తున్నాం.

– పద్మావతి, జిల్లా ఇన్‌ఛార్జి పీడీ, మార్కాపురం

జిల్లా : మార్కాపురం

ఐసీడీఎస్ ప్రాజెక్టులు	: 8
అంగన్‌వాడీ కేంద్రాలు	: 1628
3 నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులు	: 21,276

జిల్లా : ప్రకాశం

ఐసీడీఎస్ ప్రాజెక్టులు	: 9
అంగన్‌వాడీ కేంద్రాలు	: 1958
3 నుంచి 6 ఏళ్లలోపు పిల్లలు	: 25,678

రాచర్లలో ప్రదర్శన నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

❖ అవగాహన కల్పిస్తున్నారు

చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లే రోజూ 100 మి.లీ. పాలు, ఉడికించిన గుడ్డు, మధ్యాహ్న భోజనం, మూడు ఇస్తారు. నాలుగేళ్లు నిండిన పిల్లలకు పీఎం-1, పీఎం -2 స్థాయిలో తెలుగు, అంగ్రం, గణితం, తదితర పాఠ్యాంశాలను బోధిస్తారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ నెల 20 వరకూ ఇంటింటికీ వెళ్లి గర్భిణులు, బాలింతలు, తల్లులకు అవగాహన కల్పిస్తారు.

పక్కాగా పథకాల అమలు

న్యూస్‌టుడే, మార్కాపురం: మార్కాపురం డివిజన్‌లో 1,148 కేంద్రాల్లో ఏడు నెలల చిన్నారుల నుంచి 3 ఏళ్ల లోపు వారికి బాలామృతం, గుడ్లు, పాలు పంపిణీ చేస్తున్నారు. 3 ఏళ్ల నుంచి 6 ఏళ్ల లోపు పిల్లలకు ప్రతి రోజు కేంద్రంలో పౌష్టికాహారంతో పాటు గుడ్లు, పాలు ఇస్తున్నారు. గర్భవతులు, బాలింతలకు ప్రతి నెల బియ్యం, కందిపప్పు, ఆయిల్, కిట్టు పంపిణీ చేస్తున్నారు. వీటితో పాటు పాలు, గుడ్లు పంపిణీ చేస్తున్నట్లు మార్కాపురం ఐసీడీఎస్ పీడీ కార్యాలయం అధికారి సీలోపోలే తెలిపారు.

నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న సంఘం నాయకులు

విద్యుత్తు ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు గ్రామీణం: ఏపీ విద్యుత్తు ఉద్యోగుల సంఘం సీపీడీసీఎల్ డిస్పం యూనియన్-1104 నూతన కార్యవర్గాన్ని స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిస్పం అధ్యక్షుడిగా రాచగర్ల సంజీవరావు (ఒంగోలు), కార్యదర్శిగా నందిగామ శర్మ (విజయవాడ), కార్యనిర్వహక అధ్యక్షుడిగా బొర్లా శ్రీనివాసరావు (మచిలీపట్టణం)తోపాటు, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణపతి మాట్లాడుతూ.. విద్యుత్తు ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంఘం బలోపేతం, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘం బలోపేతానికి కమిటీ సభ్యులు సమష్టిగా పనిచేయాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. తొలుత స్థానిక అన్నవరప్పాడులో నూతనంగా నిర్మించిన విద్యుత్తు త్రామిక రక్షణ భవనాన్ని ప్రారంభించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఒంగోలు న్యాయ విభాగం, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇన్‌చార్జి జిల్లా జడ్జి, ఒకటో అదనపు జిల్లా జడ్జి టి.రాజ్యలక్ష్మి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని జిల్లా న్యాయసేవాల సముదాయ ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతి పరమైన అనర్థకర పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే ప్రధాన కారణమన్నారు. మనుషుల నిర్లక్ష్యం కారణంగానే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని నిరంతరం పర్యవేక్షించి వృక్షాలు ఆయిల్లా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి.పల్లవి తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఇన్‌చార్జి జిల్లా జడ్జి రాజ్యలక్ష్మి

పుట్టుకతో వచ్చే వంకర కాళ్లకు ఆధునిక వైద్యం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పుట్టుకతో వచ్చే వంకర కాళ్లు (క్లబ్ ఫుట్‌లను) నయం చేయవచ్చని జీజీహెచ్ ఆర్థోపెడిక్స్ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ మస్సాన్ బాషా తెలిపారు. పుట్టుకతో పిల్లల్లో వచ్చే ఈ వ్యాధిని శుక్రవారం బాధిత చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. వంకర కాళ్ల సమస్య శాపం కాదని, సరైన సమయంలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని వివరించారు. జీజీహెచ్‌లో ఈ వ్యాధికి అత్యాధునిక వైద్యవిధానం అందుబాటులో ఉందని, ఉచితంగా సేవలు పొందవచ్చన్నారు. క్లబ్‌ఫుట్ మాస్క్ కూడా ఉచితంగా అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆస్పిన్ యోట్ ప్రొఫెసర్ డాక్టర్ నాదునేని కిరణ్‌కుమార్, చిన్నపిల్లల వైద్యనిపుణులు సిద్ధార్థ్, డాక్టర్లు ప్రీతమ్, పీజీయోథెరపిస్ట్ సునీత, క్యూర్ ఇంటర్నేషనల్ ట్రస్ట్ జిల్లా సమన్వయకర్త మౌనిక పాల్గొన్నారు.

వంకర కాళ్ల సమస్యపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మస్సాన్‌బాషా

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: తీసుకున్న బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని కేసులో నిందితుడు ఒంగోలుకు చెందిన ఎస్.రత్నరాజుకు ఒంగోలు మొబైల్ కోర్టు ప్రథమశ్రేణి న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. నిందితుడు తన అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన పి. ఆనందకుమార్ వద్ద రూ.5 లక్షలు అప్పు తీసుకున్నారు. బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన రూ. 4 లక్షల చెక్కు చెల్లలేదు. ఈ విషయాన్ని లాయరు నోటీసు ద్వారా తెలిపినప్పటికీ నిందితుడి నుంచి సరైన స్పందన లేకపోవటంతో ఆయన కోర్టులో పిర్యాదు చేశారు. విచారించిన జడ్జి నేరం రుజువైనందున ఏడాది జైలు శిక్ష విధించారు. రూ.ఆరు లక్షలు జరిమానా చేశారు. జరిమానా నాలోని రూ.5.90 లక్షలు పిర్యాదికి పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు.

ప్రకాశం జిల్లాలో బాయిలర్ రగులు
(కిలో కి కా రూ.లలో)
సెనగపప్పు: బ్రాయిలర్ పారం ధర - 133, రిటైల్ బ్రైవ్ - 160, చికెన్ విత్ స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్- 264

శిబిరం ఒకటి..పర్యవేక్షణ ఇద్దరు

అద్దంకి, న్యూస్‌టుడే : బాపట్ల నుంచి అద్దంకి నియోజకవర్గాన్ని ఆరు నెలల క్రితం ప్రకాశంలో విలీనం చేశారు. ఆయనప్రభుత్వ విద్యాశాఖపరంగా ఇంకా బాపట్ల ఛాయలు వీడలేదు. గురువారం నుంచి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బాలుర ఉన్నత పాఠశాలలో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శుక్రవారం శిక్షణ శిబిరాన్ని బాపట్ల, ప్రకాశం డీఈఓలు డి శ్రీనివాస్, సీవీ రేణుక శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. కలెక్టర్ నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన వారు శిక్షణ శిబిరం వద్దకు వచ్చినట్లు చెప్పడం విశేషం. శిక్షణలో ఉన్న 200 మందికి పైగా ఉపాధ్యాయులు డీఈవోల ఆదేశాలను నిర్వర్తించారు. ఈ విషయమై ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 12 వరకు బాపట్లలోనే విద్యాశాఖ కార్యకలాపాలు కొనసాగుతాయన్నారు.

ఎంఈవోలతో బాపట్ల, ప్రకాశం డీఈవోలు

ఏఆర్ అదనపు ఎస్పీగా నాగేశ్వరరావు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీగా జి. నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఒంగోలు గాంధీ రోడ్డు బ్రాంచ్
పోస్ట్ బాక్స్ 12, గాంధీ రోడ్డు, ఒంగోలు, ఆం.ప్ర-523001.
ఫోన్: 08592-233142, మొబైల్ ఐడి: Ubin0533076@unionbankofindia.bank

ఎసిఫోర్స్(సెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI ACT, 2002) లోని యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

డిమాండ్ నోటీసు

దిగువ వారికి,
ఋణగ్రహీత(లు)/తప్పామాదులు(లు)/హామీదారు(లు): 1) M/s. జయ దుర్గా ఎక్స్‌పోర్ట్స్, నెం.238, బాలదార గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా-523226.
2) శ్రీమతి తమ్మిశెట్టి సునీత, భర్త : మురళీ కృష్ణ, 4/71, రాయవరం రైల్వే స్టేషన్ దగ్గర, మార్కాపూర్, మార్కాపూర్ జిల్లా-523371.
3) శ్రీ తమ్మిశెట్టి పెద్దన్న (తప్పామాదు & హామీదారు), తండ్రి : పెద పెద్దన్న, 4/71, రాయవరం రైల్వే స్టేషన్ దగ్గర, మార్కాపూర్, మార్కాపూర్ జిల్లా-523371.
4) శ్రీ తమ్మిశెట్టి పెద్దన్న (హామీదారు), తండ్రి : పెద పెద్దన్న, 4/71, రాయవరం రైల్వే స్టేషన్ దగ్గర, మార్కాపూర్, మార్కాపూర్ జిల్లా-523371.
రిమైండర్ సార్ / మేడమ్
తేది.29.05.2026 న సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం ఒంగోలు గాంధీ రోడ్డు బ్రాంచ్ / మీకు, ఇతర అదికారి వారు మీ రోపు భాకాలకు సంబంధించిన బకాయిలను 60రో 18రుంబరు నిరవేరాలా మీద బ్యాంకు వారికి కలెక్షనుకు సంబంధించి నోటీసు పంపించడం జరిగింది కాని నేడు నోటీసులు బట్టాలా కాక తిరిగి వస్తున్నవి అందువలన నోరు మీకంగ్ నోటీసు 8 వ్రాస్తు పత్రికలో ప్రచురించడమైనది.
మీరు లోన్ బకాయి / కాపయిదా / మరియు వడ్డీ లేదా ఆ రెండూ కట్టుకు కాలంలో తేదీ.01.05.2026 ఆ లోపల సంబంధిత బ్రాంచ్ లేదా ఆథారిటీకు ఎస్.ఎం.ఎస్. గా వర్తమానం పంపబడుతుంది. బకాయి మొత్తం తేదీ.01.05.2026 నాటికి రూ.33,97,451.68/- (అక్షరాలా ముప్పు మూడు లక్షల తొంభై ఏడు వేల నాలుగు వందల యాభై ఒక్క రూపాయలు అరవై పైసలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో నవే చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. లేని పక్షంలో 60 రోజుల తరువాత SARFAESI ACT 2002లో సెక్షన్ 13(4) ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం. సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డ్ అప్పులను అమ్మడం/లీజు, బదిలీ చేయడం. చర్యలు ప్రారంభం బ్యాంకు బకాయిని రాబట్టుకోను నిమిత్తం తదుపరి చర్యలు గౌరవులు తీసుకోవడమైనది అనేదాన్ని గమనించగలరు. సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు గనుక సదుపరిచలనునిచి బకాయి సొమ్ము మీ వద్ద గల భద్రులను మరు పూర్తిగా చెల్లించి అప్పుల మీదినుంచి తొలగించుకోవడమైనది అని గమనించగలరు.
తేది : 29.05.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశము : ఒంగోలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
MSME బ్రాంచ్, పోస్ట్ బాక్స్ నెం.21, విజయ కాంప్లెక్స్, రాధానాథ్ శోభ, 4వ ఫ్లోర్, ఒంగోలు - 523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. E-mail : vjongo@bankofbaroda.com, website : www.bankofbaroda.in
చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) క్రింద ప్రకటన
ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారుడు పేర్లు మరియు చిరునామా
ఎవేని తెలియని జంగమాస్తులతో గల చరాస్తి యొక్క సంక్షిప్త వివరములు
మొత్తము బకాయి
ఇ-వేలం తేది మరియు సమయము
రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
చరాస్తి యొక్క తనిఖీ తేది & సమయము
1. Granite Cutting Machine-2.5 meters - 2 No.s; Model: 2010.
2. Gantry Crane with Rails-1 No; Model: 2010
3. Edge cutting Machine -1 No, Model: 2010
4. Hand Polishing Machine -1No, Model: 2010
5. Air compressor - 2 Nos, Model: 2010
6. Electrical transformer cables, panel boards, Slurry pump set etc - 1 No., Model: 2010
రూ.52,06,993.55 పై + తేది.01.06.2026 నుండి ఇంకా విధించిన వడ్డీ మరియు చెల్లింపు చేయు తేదీ వరకు ఏవేని ఇతర ఛార్జీలు మొదలైనవి
06-07-2026
సమయం : మ.12.00 గం.ల నుండి సా 06.00 గం.ల వరకు
బిడ్ సమర్పించుటకు చివరి తేదీ: 04.07.2026 సా| గం.4.00 వరకు
రిజర్వు ధర: రూ.6,65,000/-
ధరావతు: రూ.66,500/-
బిడ్ పెంపుదల రూ.10,000/-
EMD deposit Account No. 75480015181219 (New Intermediary Account)
IFSC Code : BARB0VJONGO; Bank of Baroda, ONGOLE MSMEBRANCH
తేది.03-07-2026 నుండి తేది.04.07.2026 వరకు, ఉ||11.00 గం.ల నుండి సా| 04.00 గం.ల వరకు (మందస్తు అనుమతితో)
ఋణగ్రహీత(లు)/తప్పామాదులు(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)/చరాస్తి యజమాని(లు) యొక్క పేర్లు మరియు చిరునామా కొరకు పైన చూడండి. ఇతర గల వివరములకు బ్యాంక్ వారి వెబ్‌సైట్ https://www.Baanknet.com నందలి లింకులను చూడండి. ఇతర గల వివరములకు మరియు ఏమైనా ఈ కింద పేర్కొనబడిన సిబ్బందిని సంప్రదించగలరు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) క్రింద ఇవ్వబడిన నియమాలు & షరతు వెబ్‌సైట్‌లో ఉంచడమైనది.
తేది : 05-06-2026, ప్రదేశం : ఒంగోలు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

మకాం మార్చి.. ఏమార్చి!
❖ ఇతర రాష్ట్రాల్లో ఉంటూ బెట్టింగులు కొనసాగిస్తున్న బుకీలు
టంగుటూరు, సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే:
క్రికెట్ బుకీలకు కొండపి నియోజకవర్గం కేంద్రంగా మారింది. సింగరాయకొండను ప్రధాన కేంద్రంగా చేసుకుని అధికార, ప్రతిపక్ష నాయకులు ఈ తతంగం నడిపిస్తున్నారు. యువత, అమాయకులకు డబ్బు ఎరజూపి బెట్టింగ్ ఊబిలోకి లాగుతున్నారు. విషయం తెలిసి పోలీసుల రంగప్రవేశం చేయడంతో ఈ ఏడాది ఇతర రాష్ట్రాలకు మకాం మార్చారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, గోవా ప్రాంతాల్లో ఉంటూ భారీ స్థాయిలో పందేలు కాస్తున్నారు. కరేటి వాయ గ్రామానికి చెందిన ముఖ్య నేతలు కొందరు బెట్టింగ్ రాయుళ్లకు అండగా నిలుస్తూ పోలీసుల చర్యలకు ఆటంకం కలిగిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.
❖ ఈ ఏడాది ఏపీఎల్ సీజన్ ప్రారంభం నుంచి సింగరాయకొండ, ఇతర గ్రామాల్లో క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగుతోంది. ఈ వ్యవహారాలలో సింగరాయకొండకు చెందిన 25 మంది కీలకంగా ఉన్నారు. వీరితో పాటు మరో పది గ్రామాలకు చెందిన వ్యక్తులు ఇతర జిల్లాల్లో ఆరితేరారు. ఇంజినీరింగ్ విద్యార్థులు, నిరుద్యోగులు, ఐటీ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని, ఉచ్చులోకి లాగుతున్నారు. గతేడాది జరుగుమల్లి మండలం పైడాపుకు చెందిన ఓ యువకుడు అప్పులపాలై ఇంటి నుంచి పారిపోయాడు. ఈ ఘటన ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేయగా.. బుకీల రాకెట్ బట్టబయలైంది. శానంపూడి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ యువ ఉద్యోగి బెట్టింగులకు అలవాటుపడి అప్పులపాలయ్యాడు. బెదిరింపులు అధికమవడంతో పాతసింగరాయకొండ సమీపంలో రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడ్డాడు.
❖ క్రికెట్ బుకీల ఆదాయం రూ. కోట్లలో ఉంది. సింగరాయకొండతో పాటు హైదరాబాద్, బెంగళూరు, ఒంగోలు, అమరావతి తదితర ప్రాంతాల్లో భారీగా ఆస్తులు కూడబెట్టారు. సింగరాయకొండకు చెందిన నలుగురు ప్రధాన బుకీలు హైదరాబాద్‌లో థియేటర్, బహుళ అంతస్తులు, వ్యాపార సముదాయాలు, విలువైన ఇళ్ల స్థలాలు కొనుగోలు చేశారు. సింగరాయకొండలో ఓ పారిశ్రామిక వేత్తను యాచార చేస్తున్నట్లు గతంలో నిర్వహించిన ఓ సమావేశంలో మాజీ మంత్రి ఒకరు స్వయంగా ప్రకటించడం అప్పట్లో అక్కడి వారిని ఆశ్చర్యానికి గురిచేసింది.
❖ క్రికెట్ పోటీలను తిలకించేందుకు బుకీలు ప్రత్యేక టీవీ స్క్రీన్లు ఏర్పాటు చేసుకున్నారు. కందుకూరు రోడ్డు, ఒంగోలు రోడ్డు, జాతీయ రహదారిపైన ఉన